తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

30 ఏళ్ళ ప్రస్థానం వార్త వార్షికోత్సవం 1996 - 2026

## పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం
# తిరుపతిలో బిజెపి సంబరాలు



తిరుపతి, అక్టోబర్ 3ప్రభాతవార్త: ఏషియన్ గేమ్స్ క్రికెట్ ఫైనల్లో పాకిస్తాన్ జట్టుపై భారత క్రికెట్ జట్టు ఘన విజయం సాధించిన సందర్భంగా తిరుపతిలో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. గుండాల గోపీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తపాలా కార్యాలయం వద్ద "భారత్ మాతాకీ జై", "వందే మాతరం" అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. బీజేపీ సీనియర్ నాయకులు, లోక ప్రభాకర్ నాయుడు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, విగ్ర హాల కళ్యాణి, విజయభాస్కర్ రెడ్డి, జయంత్ కుమార్, క్రికెట్ అభిమానులు మిట్టపల్లి బ్రహ్మానంద రెడ్డి, గురునాథ నాయుడు, శంకర్ రెడ్డి, సాయిబాబా, రవి బట్, శ్రీకాంత్, రవి ప్రసాద్ పాల్గొన్నారు.

# అప్పలాయగుంటకు పోటెత్తిన భక్తజనం



వడమాలపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త: పెరటాసి నెల మూడవ శనివారం కావడంతో ప్రసన్న వెంకటేశ్వర స్వామి వెలసిన అప్పలాయగుంటకు భక్తులు పోటెత్తారు. శనివారం వేకువ జామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు నిత్యకైంకర్యాలను శాస్త్రోత్తంగా నిర్వహించారు. సాయంత్రం ఉభయదేవేరులతో పాటు స్వామివారి ఉత్సవ మూర్తులను ఊయాలలో కొలువుదీర్చి గంటపాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. అనంతరం తిరుచ్చి వాహానాన్ని అధిరోహించిన శ్రీవారు మాడావీధుల్లో విహరించారు. సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి వేణుగోపాల్, ప్రధాన అర్చకులు సూర్యకుమాచార్యులు,రమణాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవోపేతం...
# గణనాధుని పుష్పపల్లకిసేవ



కాణిపాకం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా శనివారం పుష్పపల్లకిసేవను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కె. భాగ్యలక్ష్మమ్మ, చిగరపల్లె, ఎన్.దామోదర్‌నాయుడు మరియు కుటుంబసభ్యులు కాకర్లవారిపల్లె, కె.మోహన్‌నాయుడు అండ్ బ్రదర్స్, చిత్తూరు, కీ॥శే॥ఆర్. శేషాద్రినాయుడు అండ్ బ్రదర్స్, వి.టి.రాజన్ బ్రదర్స్,తిరువణంపల్లె, ఎం.రామనాథం నాయుడు, తిరువణంపల్లె, జి.కృష్ణమనాయుడు అండ్ సన్స్, అడపగుండ్లపల్లె, ఎ.నరసింహారెడ్డి అండ్ సన్స్,అగరంపల్లె, కీ॥శే॥ఎం.రాజారెడ్డి అగరంపల్లె, కీ॥శే॥యం.శ్రీరాములురెడ్డి అగరంపల్లె, కీ॥శే॥యం.బాలకృష్ణారెడ్డి అండ్ కో చిత్తూరు, మొగిలీశ్వర ఏజన్సీస్, చిత్తూరు, జి.శేషయ్యనాయుడు అండ్ సన్స్ చిత్తూరు, బి. కుమరేం ద్ర చౌదరి, సి.ఎ.చిత్తూరు, యం.మనోహర్‌నాయుడు అండ్ బ్రదర్స్ అడపగుండ్లపల్లె, జి.ఆంజనేయులు నాయుడు అండ్ సన్స్ చింతగుంపలపల్లెలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు ఘనంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి చందనాలంకారం చేసి వివిధరకాల పుష్పాలతో చూసేందుకు వెయ్యి కళ్ళు చాలవన్నట్లు అలంకరి ంచి ప్రత్యేక పూజలు చేసి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి రాత్రి సిద్ధి, బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలోవుంచి వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల దేశీయ, విదేశీజాతి పుష్పాలు, రంగురంగుల విద్యుద్ధీపాలతో దేధీప్యమానంగా భారీ ఎత్తున ఏర్పాటు చేసిన ప్రత్యేక పుష్పపల్లకిపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అధిష్టింపజేసి మరోమారు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాలు, కోలాటాలు, చెక్కభజనలు, పిల్లన గ్రోవులు, విచిత్ర వేషధారణలు తదితర సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం పురవీధుల గుండా ఉభయ దేవేరులతో కలసి స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. బ్రహ్మోత్సవాల ముఖ్యమైన ఉత్సవ రోజులలో ఒకటైన పుష్పపల్లకి సేవను తిలకించడానికి వచ్చిన అశేష భక్తజనంతో కాణిపాకం పోటెత్తింది. ఈసందర్భంగా భక్తులు నారి కేళ,కర్పూర హారతులో మొక్కులను తీర్చుకున్నారు. రద్దీదృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మణినాయుడు,ఈఓ పెంచల కిషోర్, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణికుమార్ శర్మ, ఏఈఓలు ధనపాల్, హరిమాధవరెడ్డి, రవీంద్రబాబు,ప్రసాద్, సూపరెంటెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు,రవిలతో పాటు ఆలయ, ఉత్సవ ఉభయదారులు,అర్చకులు, వేదపండితులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ఇళ్ళకు వెళ్ళేలోపే కార్మికుల ఆశలు బుగ్గి

**-శ్రీసిటీ టిల్ మందుల పరిశ్రమలో పేలిన బాయిలర్ -ఐదుమంది కార్మికులు మృత్యువాత**

**-భయంతో పరుగులుతీసిన కార్మికులు -సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ**







శ్రీసిటీలోని టాబ్లెట్ పరిశమ్రలో జరిగిన ప్రమాదం దృశ్యం, పమాదం స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, పోలీసు సిబ్బంది

సత్యవేడు,అక్టోబర్ 3 ప్రభాతవార్త: రాత్రంతా నిద్రమేల్కొని బాధ్యతతో విధులు నిర్వహించిన కార్మికులంతా ఉదయాన్నే డ్యూటీ దిగి ఇళ్ళకు చేరుకుంటామనే ఆశతో సిద్ధమవుతున్న సమయంలో ఒక్కసారిగా పేలిన మందుల బాయిలర్‌తో ఐదుగురు కార్మికులు మృత్యువాత పడ్డారు.ఈ విషాద సంఘటనతో శ్రీసిటీలోని టిల్ హెల్త్‌కేర్ పరిశ్రమలో ఒక్కసారిగా తోటి కార్మికులు భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులుతీశారు. ఉదయంవేళ డ్యూటీకొచ్చిన కార్మికులు కూడా ఈ పేలుడుతో కకావికలురయ్యారు. శ్రీసిటీలోని టిల్ హెల్త్‌కేర్ పరిశ్రమలో శనివారం ఉదయం ఈ విషాధకర సంఘటన చోటు చేసుకుంది. మందులు పరిశ్రమలోని బాయిలర్ పేలుడంతో మంటల్లో ఐదుగురు కార్మికులు చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం గాంధీజయంతి కావడంతో కొందరు సెలవుతో పరిశ్రమలో శనివారం ఉదయం సమయంలో అతి తక్కువ సిబ్బంది మాత్రమే విధుల్లో ఉన్నారు. బాయిలర్ పేలుడుతో పశ్చిమబెంగాల్‌కు చెందిన గౌరబ్‌రాయ్, చిన్న మస్తాన్(చెరివి, సత్యవేడు మండలం), వాసు (తడ), రమేష్(మాధరపాకం), మోహన్(నాయుడుకుప్పం) మృతి చెందారు. నలుగురు ప్రమాదస్థలంలోనే ప్రాణాలు విడవగా వాసు తీవ్ర గాయాలతోచెన్నై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.శ్రీసిటీ పరిధిలోని విదేశీ ఎగుమతులు చేపట్టే ఔషధాల తయారీ పరిశ్రమ టిల్‌లోని 2 టన్నుల సామర్థ్యం గల బాయిలర్ ఆకస్మికంగా పేలిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. పేలుడు ధాటికి బాయిలర్ వద్ద పనిచేస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, ఎగసిపడిన శిథిలాలు తగలడంతో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఒక బాయిలర్ ఆపరేటర్, ఇద్దరు ఈటీపీ సిబ్బందితో బాటు మరో ఇద్దరు కార్మికులు ఉన్నారు.ప్రమాదంలో మరెవరికీ గాయాలు కాలేదు.

**-సంఘటన స్థలానికి జిల్లా కలెక్టర్,ఎస్పీ:**

శ్రీసిటీ టిల్ పరిశ్రమలో బాయిలర్ పేలిన ప్రమాదం జరిగిన వెంటనే తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. అత్యవసర స్పందన బృందాలు, స్థానికఅధికారులు, కంపెనీ ప్రతినిధులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. అనతంరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనపై ప్రాథమికంగా కేసు నమోదు చేశామని, వివిధ కోణాలలో సమగ్ర దర్యాప్తు అనంతరం తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని ప్రకటించారు. అంత్యక్రియలు, వైద్యఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. టీఐఎల్ హెల్త్‌కేర్ డైరెక్టర్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతిచెందిన సహచరుల కుటుంబాలకుప్రగాఢ సానుభూతి తెలిపారు. గత 17 సంవత్సరాలుగా శ్రీసిటీలో టీఐఎల్ హెల్త్‌కేర్ కార్యకలాపాలు కొనసాగిస్తున్నామని, భద్రతా ప్రమాణాలు, నిబంధనలకు సంస్థ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ప్రమాదానికిగల కారణాలను పూర్తి స్థాయిలో తెలుసుకునేందుకు ప్రభుత్వం, సంబంధిత అన్ని విభాగాలు చేపట్టే దర్యాప్తుకు సంస్థ పూర్తిగాసహకరిస్తుందని అజయ్‌కుమార్ తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ఉద్యోగులకుటుంబాలకు అవసరమైన అన్ని విధాలా సహాయం అందించడం తమ తక్షణ ప్రాధాన్యమని చెప్పారు. భవిష్యత్‌లోనూ అత్యున్నత భద్రతాప్రమాణాలను కొనసాగిస్తామని వెల్లడించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్రసన్నారెడ్డి ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ విషాధ ఘటన శ్రీసిటీ సమాజం మొత్తానికి ఎంతో బాధాకరమన్నారు. శ్రీసిటీ 18 ఏళ్ళ ప్రస్తానంలో ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం ఇదే తొలిసారి అన్నారు. ఇటీవల విశాఖ పట్నంలో జరిగిన బాయిలర్‌ప్రమాదం అనంతరం ఇక్కడ పరిశ్రమలో సమగ్ర భద్రతా ఆడిట్‌లు నిర్వహించడంతోపాటు, భద్రతా ప్రమాణాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని, అయినా ఈ ఘటన దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితకుటుంబాలకు అవసరమైన ప్రతి సహాయం అందేలా కంపెనీ, అధికారులతో కలసి మాట్లాడుతామన్నారు.

# కళ్యాణవైభోగమే !!

**- కమనీయంగా శ్రీవారి కళ్యాణోత్సవం**

**హాజరైన వేలాది భక్తులు!!**

**గోవిందనామస్మరణతో మార్మోగిన శ్రీబేటరాయస్వామి కొండ !!**





కుప్పం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని శనివారం మండలంలోని శ్రీ బేటరాయస్వామి ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) అధ్వర్యంలో కన్నుల పం డువగా నిర్వహించారు. స్వామి,అమ్మవార ్ల కళ్యాణోత్సవంను తిలకించేందుకు భక్తులువేల సంఖ్యలో హాజరయ్యారు. కళ్యాణోత్సవం సందర్భంగా టిటిడి అర్చకులు తిరుమల నుంచి తీసుకువచ్చిన స్వామి, అమ్మవార్ల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి కన్నులు మిరమిట్లు గొలిపేలా అలంకరించారు.ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్వామి,అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. స్వర్ణాభరణ శోభితులై శ్రీనివాసస్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తజన కోటి గోవిందా అంటూ నామస్మరణ చేస్తూ కళ్యాణోత్సవంను భక్తి శ్రద్ధలతో తిలకించి తన్మయత్వం పొందారు. కళ్యాణోత్సవం ముగింపు కార్యక్రమం సందర్భంగా దేవదేవుడు అమ్మ వార్లతో కలసి భక్తులకు దర్శనమిచ్చారు.స్వామివారి కళ్యాణోత్సవం తిలకించడం ఎంతో అదృష్టమని అర్చకులు పేర్కొన్నారు. కళ్యాణో త్సవంకు హాజరైన దంపతులు సంప్రదాయ రీతిలో వస్త్రాలు ధరించి హాజరయ్యారు. కాగా కళ్యాణోత్సవం సందర్భంగా బేటరాయస్వామి కొండ ప్రాంతం ఇసుకేస్తే రాలనంత జనంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంను తిలకించేందుకు నియోజకవర్గంనుంచే కాక కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలకు చెందిన భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమాల్లో ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ దంపతులు, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం దంపతులు, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు దంపతులు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం దంపతులు, సిఎం పిఎ శ్రీకాంత్, మాజీ సిఎం పిఎ మనోహర్ దంపతులు, స్థానిక నేతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎఎస్పీ బి.హేమంత్ పర్యవేక్షణలో సిఐలు జిటినాయుడు, మల్లేష్ యాదవ్ సిబ్బందితో

# వైభవంగా శోభాయాత్ర

తిరుపతి,అక్టోబర్ 3ప్రభాతవార్త:



పవిత్ర పెరటాసి మాసం మూడవ శనివారం సందర్భంగా జ్ఞాన జ్యోతు లను వెలిగించడమే పిండి దీపోత్సవ లక్ష్యమని టిటిడి జేఈఓ ప్రభల గోపీనాథ్ తెలిపారు. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టు, ఎస్వీబీసీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం టిటిడి పరిపాలనా భవనం పరేడ్ మైదానం నుండి అలిపిరి పాదాల మండపం వరకు పిండి దీపోత్సవ శోభాయాత్ర మంగళవాయిద్యాలు, గోవింద నామస్మరణల నడుమ భక్తిశ్రద్ధలతో వైభవంగా సాగింది. పిండి దీపారాధనతో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయనే విశ్వాసం భక్తుల్లో ఉందని తెలిపారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ భక్తులు తమ మనసును పిండిగా, జ్ఞానాన్ని జ్యోతిగా భావించి భగవంతుని ఆరాధించాలని సూచించారు. కురవ నంబి, తొండమాన్ చక్రవర్తి పిండి దీపంతో శ్రీవారిని ఆరాధించిన విశేషాలను వివరించారు. దీపాన్ని అలిపిరి పాదాల మండపానికి తీసుకువెళ్లి ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబిసి ఛైర్మన్ బి.శ్రీధర్ వర్మ,టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి ్మ, జి. భాను ప్రకాష్ రెడ్డి, సి.దివాకర్ రెడ్డి, దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనంద తీర్థాచార్యులు, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# భక్తజన సంద్రంగా...ముక్కంటీశుని ఆలయం



శ్రీకాళహస్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. రెండు రోజులుగా ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. స్వామి వారిని దర్శించుకొని వచ్చిన భక్తులకు 'అభయ వెంకటేశ్వరస్వామి' దర్శనం పునీతం చేస్తుంది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

వరుస సెలవులతో శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధిక మైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచు కొని ఎలాంటి ఇబ్బంది లేకుం డా సిబ్బంది ఆలయ ఎఇఓ విద్యాసాగర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, వెంకటస్వామి, నాగభూషణం యాదవ్, పిఆర్ఓ రవి వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులకు సన్నిధివీధిలో ట్రాఫిక్ చిక్కులు తప్పటం లేదు. ఇక్కడ ఆర్‌టిసి,పోలీసు, దేవస్థానం అధికారుల మధ్య సమన్వయ లోపం భక్తులకు శాపంగా మారింది. రద్దీ సమయాల్లో కూడా ఆర్‌టిసి బస్సులను ఈ మార్గంలో నడపటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలయాధికారులు నాలుగు గోడల మధ్య,ఎసి గదుల్లో అధికారులు ఆదాయాలను లెక్కకట్టుకోవటం తప్ప వచ్చిన భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలేమిటని పరిశీలించటం లేదు.

# ప్రభుత్వ లాంఛనాలతో శ్రీ కల్కి భగవాన్ మహాసమాధి



వరదయ్యపాలెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త: శ్రీ కల్కి భగవాన్ మహాసమాధి కార్యక్రమం అక్టోబర్ 2వ తేదీ సూర్యాస్తమయ సమయానికి భక్తిశ్రద్ధల నడుమ ముగిసింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించిన భక్తులు, ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. చివరి నివాళిగా మహా సమాధిపై చందనపు పొడితో కలిపిన ఇసుకను, పద్మ పుష్పాలను సమర్పించారు.శ్రీ కల్కి భగవాన్, శ్రీ అమ్మ దంపతుల ఏకైక కుమారుడు, ముక్తి గురువు శ్రీ కృష్ణాజీ ఈ అంతిమ క్రతువులకు నాయకత్వం వహించారు. శ్రీ కృష్ణాజీ, శ్రీ ప్రీతాజీ తమ కుమార్తె లోకా కృష్ణ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రాచీన హిందూ సంప్రదాయంలో మహర్షులకు గౌరవం అర్పించే ఆచారానికి అనుగుణంగా, మహాసమాధిని పుణ్యయాత్రా స్థలంగా ప్రతిష్ఠించారు. రానున్న సంవత్స రాల్లో భక్తులకు ఆశీస్సులు అందించే పవిత్ర క్షేత్రంగా ఇది నిలవనుందని ఆధ్యాత్మిక సంస్థ తెలిపింది. శ్రీ కల్కి భగవాన్ ఆశీస్సులు, అనుగ్రహం కోరుకునే లక్షలాది మంది భక్తుల కోసం ఈ ప్రదేశంలో భారీ సమాధి మందిరాన్ని నిర్మించనున్నట్లు శ్రీ కృష్ణాజీ ప్రకటించారు. ప్రభుత్వ లాంఛనాలతో ప్రత్యేక గౌరవం శ్రీ కల్కి భగవాన్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి అధికారిక గౌరవాలను అందించింది. ఇందులో అధికారిక తుపాకీ వందనం కూడా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పలువురు ప్రముఖులు పుష్పాంజలి ఘటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వై. లక్ష్మణ్ రావు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా పోలీసు అధికారి టి. సుబ్బారాయుడు, సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం, సూళ్లూరుపేట శాసనసభ సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, గూడూరు శాసనమండలి సభ్యుడు బి. కల్యాణ్ చక్రవర్తి, ప్రభుత్వం అందించిన ఈ గౌరవం ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులను భావోద్వేగానికి గురిచేసిందని ప్రకటన పేర్కొంది. మహాసమాధి కార్యక్రమం మొత్తాన్ని ఆధ్యాత్మిక ఉద్యమానికి చెందిన అధికారిక అంతర్జాల వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. పోలీసుల సేవలకు ప్రశంసలుఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖ, ప్రత్యేక కార్యాచరణ దళం సమర్థవంతంగా విధులు నిర్వహించాయని సంస్థ ప్రశంసించింది. శ్రీ కల్కి భగవాన్‌కు రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో గౌరవం కల్పించినందుకు ఏకం ఆధ్యాత్మిక ఉద్యమం, ఏకం సంస్థానం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు పోలీసు శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాయి. అలాగే, తమ అధికారిక ఎక్స్ సామాజిక మాధ్యమ ఖాతాల ద్వారా నివాళి సందేశాలు, ప్రశంసలు తెలియజేసిన తమిళనాడు గవర్నర్‌కు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపాయి.ఈ పవిత్ర కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు చేరవేసిన పత్రికా, ప్రసార మాధ్యమాల ప్రతినిధులకు కూడా సంస్థలు ధన్యవాదాలు తెలియజేశాయి.

CTR 2:4 CTR 2.qxd 10/3/2026 11:37 PM Page 1



## గ్రామాలలో మత విద్వేషాలు రెచ్చ గొట్టొద్దు

**టీడీపీ రాష్ట్ర మైనారిటి నాయకుడు షేక్ షామీర్ బాషా**

**పెనగలూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



పెనగలూరు మండలంలోని గ్రామాలలో మత విద్వేషాలు రెచ్చ గొట్ట వద్దని టీడీపీ రాష్ట్ర మైనారటి నాయకుడు షేక్ షామీర్ బాషా తెలిపారు. శుక్రవారం పెనగలూరు మండల కేంద్రంలోని మసీదు వద్ద ఆయన మైనారిటి సభ్యులతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న మసీదును రిజిస్ట్రేషన్ చేపించాలని లేకుంటే మసీదు ను పగుల గొడతారు అని తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడం దారుణమని ఆయన పేర్కొన్నారు. మసీదు, మసీదు ఉండే స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేపించుకుంటే ఇబ్బందులు ఉండవని, మసీదులు పగుల గోడతారని తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి కొంత మంది తీసుకు వెళ్తున్నారని చెప్పారు. మసీదు రిజిస్ట్రేషన్ పేరు తో మైనారటి సోదరుల నుంచి డబ్బులు వసూలు చేయాలని ఏ ప్రభుత్వం గాని, ఏ చట్టం చెబుతోందో చెప్పాలని డిమాండ్ చేసారు. మైనారిటీ సోదరుల్లో గొడవలు సృష్టించాలని కొంత మంది ఉద్దేశ్య పూర్వకంగా ఇలా చేస్తున్నారని ఆయన చెప్పారు. జరుగుతున్న పరిస్థితులపై పోలీసులు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు.

**మసీదు స్థలంలో రూములు బయట వారికి ఎలా ఇస్తారు**

పెనగలూరు మండల కేంద్రం లోని మసీదు నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో గత కొన్నేళ్లు గా రూములు బయట వ్యక్తులు కట్టుకునేందుకు ఎలా కమిటి సభ్యులు అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. జరిగిన తప్పును సరి చేసి గ్రామంలో ఉండే ముస్లిం సోదరులకు రూములు కేటాయించి జీవనోపాధి కల్పించాలని ప్రస్తుత కమిటీ వారిని కోరారు.

## కాపర్ వైర్ కోసం ట్రాన్స్‌ఫార్మర్లు బద్దలు

**వరుస చోరీలతో రైతుల్లో ఆందోళన.**

**చిట్వేలి,అక్టోబరు 3, ప్రభాతవార్త:**



చిట్వేలి మండల పరిధిలో వ్యవసాయ పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు వరుసగా చోరీకి గురవుతుండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. శనివారం ఏఈ బాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబరు 24న పెద్దూరులో 16 కేవీ, సెప్టెంబరు 26న నగిరిపాడులో 25 కేవీ, సెప్టెంబరు 30న నేతవారిపల్లిలో 16 కేవీ ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురైనట్లు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్లు లేక వ్యవసాయ మోటార్లు పనిచేయక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, చోరీకి గురైన వాటి స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చోరీ జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ ప్రతిని విద్యుత్‌శాఖకు అందజేయాలని సూచించారు.నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఏఈ బాలకృష్ణ హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏఈ రైతులను కోరారు.

## ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం ఇవ్వాలి

**ఫీల్డ్ అసిస్టెంట్ జేఏసీ డిమాండ్**

**చిట్వేలి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



ఉద్యోగ భద్రత తో పాటు కనీస వేతనంగా 26000 తమకు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఎంపీడీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ పథకంలో గత 19 ఏళ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నామని ప్రస్తుతం నెలకు రూ.5,745 మాత్రమే వేతనం అందుతుండటంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హత, అనుభవం ఆధారంగా పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించడంతోపాటు వివిధ కారణాలతో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, అదనపు పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సాయి, రవి, పెంచలయ్య, కోటయ్య, నాగరాజు, సుబ్రహ్మణ్యం, వెంకటయ్య, రామయ్య, సుబ్రహ్మణ్యం, మోనిక, సుభద్రమ్మ తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కారు డ్రైవర్‌పై దాడి కేసులో ఆరుగురు అరెస్ట్

**సాంకేతిక ఆధారాలతో కేసును ఛేదించిన పోలీసులు**

**చిట్వేలి,అక్టోబరు 3 ప్రభాతవార్త:**



కారు డ్రైవర్‌పై దాడి చేసి, సెల్‌ఫోన్ ధ్వంసం చేసి బెదిరించిన కేసులో ఆరుగురు నిందితులను స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. డీఎస్పీ శ్రీనివాసరావు, సిఐ శ్రీనివాసులు సమక్షంలో పట్టుబడ్డ నిందితులతో ఎస్సై వినోద్ కుమార్ శనివారం మీడియాకు వివరాలను తెలిపారు. సెప్టెంబరు 26న చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లాలని మహిళ ఫోన్ చేయడంతో వెళ్లిన కారు డ్రైవర్ శ్రీహరిని నిందితులు చిట్వేలి-పుల్లంపేట ఘాట్‌రోడ్డులోని వినాయక గుడి సమీపానికి తీసుకెళ్లి చేతులు, కాళ్లు కట్టివేసి దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు కాల్‌డేటా, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు. పాత వ్యక్తిగత వివాదం నేపథ్యంలో ఈ దాడికి పథకం రూపొందించినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆధ్వర్యంలో, డీఎస్పీ మరియు సిఐ సూచనలతో స్థానిక ఎస్సై వినోద్‌కుమార్ సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టగా అక్టోబరు 3న తిమ్మయ్యగారిపల్లి సమీపంలో ఏ 1 నుంచి ఏ 6 వరకు ఆరుగురిని అరెస్ట్ చేసి, ఒక మోటార్‌సైకిల్, మూడు సెల్‌ఫోన్లు, మూడు కట్టెలు, ఇనుపరాడ్డును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచేందుకు తదుపరి చర్యలు చేపట్టినట్లు స్థానిక ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు. కేసును ఛేదించిన సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

దాతలు, కమిటీ సభ్యులు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి తారకరామ్, కోశాధికారి రాజు, కమిటీ సభ్యులు రమేష్, సురేంద్రనాయుడు, గోవిందనాయుడులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్లుతో ప్రమాదం

***పూతలపట్టు, అక్టోబర్ 3, ప్రభాతవార్త*** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్ర చెరువు పల్లె స్కూల్ ప్రక్కన చేతికి అందే ఎత్తులో విద్యుత్ లైన్లు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. 60 సంవత్సరాలు చరిత్ర గల ఎర్ర చెరువు పల్లె హై స్కూల్కు కు కాంపౌండ్ వాల్ లేనందున తరచూ స్కూల్ పిల్లలు అటువైపు వెళ్తూ వస్తుంటారు, ఏ క్షణాన ఏం జరుగుతుందో అని పిల్లలు, ఉపాధ్యాయులు భయపడుతున్నారు, హై స్కూల్‌కి కాంపౌండ్ లేకపోవడంతో ఉపాధ్యాయులు అప్పుడప్పుడు ముళ్లకంపలు వేసుకునుచున్నారు. ఆ స్కూల్లో చదివిన వారు ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారు. స్కూలుకి కాంపౌండ్ లేకపోవడం వలన పిల్లలు బయట వెళ్లి వస్తుంటే పిల్లలకు ఏమి జరుగుతుందో అని ఉపాధ్యాయులు భయపడుతున్నారు, పశువుల కాపరులు కూడా అక్కడ విద్యుత్తు లైన్లు క్రిందకి ఉండటం వలన భయపడుతున్నారు ఇకనైనా స్పందించి స్కూలుకి కాంపౌండ్ మంజూరు చేసి, విద్యుత్ లైన్లను క్రిందికి వేలాడకుండా ఎత్తులో ఉండేటట్లు చూడాలని కోరుచున్నారు,

## దళిత ఆలయ ప్రవేశానికి వందేళ్లు

**- 13నుంచి దేశ వ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు-**

**కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్**



చిత్తూరురూరల్, అక్టోబరు 3 ప్రభాతవార్త: ఈనెల 13 నుంచి ఏడాదిపాటు దళిత ఆలయ ప్రవేశ శతాబ్ది ఉత్సవాలను దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతామోహన్ తెలిపారు. శనివారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1925 అక్టోబరు 13న మురుగన్ అనే దళితుడు తిరుచానూరు ఆలయంలోకి ప్రవేశించి కర్పూర హారతి ఇచ్చిన సంఘటన భారతదేశ చరిత్రలో ఒక ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. అప్పటి చట్టాల ప్రకారం మురుగన్‌పై కేసు నమోదు చేసి జైలుకు పంపారని, విషయం తెలుసుకొన్న రాజగోపాలచారి మురుగన్ తరపున గట్టిగా వాదనలు వినిపించి శిక్ష పడకుండా చేశారని తెలిపారు. అనంతరం మహాత్మాగాంధీ తిరుచానూరు ఆలయం వద్ద దీక్ష చేపట్టి దళితులతో కలసి పద్మావతి అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. 33మంది దళితులు హిందూ దేవాలయ ప్రవేశం చేయడం, గాంధీ నేతృత్వం వహించడం భారతదేశ హిందూ ధార్మిక చరిత్రలో మరపురాని ఘట్టంగా నిలిచిందని పేర్కొన్నారు. కాగా ఈ ఘటనకు వందేళ్లు పూర్తయిన సందర్భంగా 2026 అక్టోబరు 13 నుంచి 2027 అక్టోబరు 13 వరకు ఉత్సవాలు, సెమినార్లు, చర్చావేదికలు నిర్వహిస్తామని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 అమలుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విఫలమైందని, ఎస్సీ కార్పొరేషన్లను పునరుద్దరించి ఎస్సీ, ఎస్టీలకు రుణాలు అందించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే డికేటి భూములకు శాశ్వత పట్టాలు ఇస్తామని పేర్కొన్నారు. శ్రీసిటిలో జరిగిన ప్రమాదంలో నలుగురు కార్మికులు మృతి చెందడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే

## రోగులకు పక్కాగా వైద్య సేవలు

**- చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**చిత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు పక్కాగా వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అకస్మికంగా తనిఖీ చేశారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను కలెక్టర్ సుమిత్‌కుమార్ నేరుగా వెళ్ళి పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, వారికి ఆసుపత్రిలో అందుతున్న సదుపాయాలు, మౌళిక వసతులపై రోగులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ ల్యాబ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. రోగులకు అత్యవసర పరిస్థితుల్లో నిర్వహించే పరీక్షలు, సేవల తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ సిటీ స్కాన్ విభాగం, ఫార్మసీ, ఫార్మసీ స్టోర్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ ఎంఆర్ఐ బ్లాక్‌లో మౌళిక వసతులు, అందుబాటులో వున్న సౌకర్యాలను పరిశీలించి ఆపరేషన్ థియేటర్‌ను తనిఖీ చేశారు. ఆపై కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణాలు, ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన అంశాలను ఎపిఎంఎస్‌డిసి అధికారులు, ఇఇ, డిఇ, ఎస్‌టిఎఫ్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మందులను అందుబాటులో వుంచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆనంతరం ఆసుపత్రి పారిశుధ్య పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ పారిశుధ్యంపై తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఉషశ్రీ, ఎపిఎంఎస్‌డిఎస్ అధికారులు, ఇఇ, డిఇ, ఎస్‌టిఎఫ్ సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, అపోలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మంచినీటికి కటకట

**శాంతిపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన శాంతిపురం లో ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. బోరులో నీరు ఉనా న్న మోటారు కాలిపోయి ఐదు రోజులు గడుస్తోంది. అయితే పంచాయతీ అధికారులు పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు. స్థానిక గంగమ్మ ఆలయం వద్ద ఉన్న ప్రభుత్వ బోరు మోటారు ఐదు రోజుల క్రితం కాలింది. అప్పటినుంచి నీటికోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కెనమాకులపల్లి పంచాయతీలో నిధులు ఉన్నా అధికారులు ఎందుకు మోటారు మరమ్మత్తులు చేయించలేకపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాగే ఉంటే మండల సచివాలయం వద్ద ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతామన్నారు. ప్రస్తుతం సుమారు మూడు వందలకుటుంబాలు వారు నీరు లేకపోవడంతో వ్యవసాయ పొలాలు, టా ్యంకర్ల ద్వారా నీటిని తెచ్చుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు జగన్ కుట్ర

**- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి**

**శాంతిపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం బిసిలకు కల్పించదలచుకున్న 34శాతం రిజర్వేషన్లు అడ్డుకునేందుకు మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ప్రకటనలో ఆరోపించారు. వైకాపా అధికారంలో రాగానే బిసిల రిజర్వేషన్లు 24శాతంకు తగ్గించేశారన్నారు. జగన్ బిసిల ద్రోహి అని పేర్కొన్నారు. 75740వేల కోట్ల బిసి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించడంతో పాటు బిసిల సంక్షేమ పథకాలు రద్దు చేశారన్నారు. జగన్‌రెడ్డి తన అవినీతి వ్యవహారాలకై బిసిలను కూడా నేరస్తులుగా మార్చారన్నారు. బిసిలకు రాజకీయ గుర్తింపు ఇస్తోంది సిఎం చంద్రబాబేనన్నారు. బిసి కార్పోరేషన్లు ఏర్పాటుచేసి నిధులు మంజూరు చేసారన్నారు. త్వరలోనే బిసిల రక్షణ చట్టం సైతం తీసుకువస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం బిసిల సంక్షేమంకు పెద్దపీట వేస్తోందన్నారు. బిసి రిజర్వేషన్లకు తెదేపా కట్టుబడి ఉందన్నారు. బిసిలకు 34శాతం రిజర్వేషన్లతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు.

## ఘనంగా వన్యప్రాణి వారోత్సవాలు

**రామకుప్పం,అక్టోబర్ 3 ప్రభాతవార్త**



కుప్పం రే ంజర్ జయశంకర్ అధ్వర్యంలో ననియాల అటవీ ప్రాంతంలో వన్యప్రాణి వారో త్సవాలను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా విద్యా ర్థులకు అడవుల్లో ఉన్న మొక్క లు, వన్యప్రాణులు, ఏనుగుల గురించి వివరించారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ హరికుమార్, బీట్ ఆఫీసర్లు నిర ంజన్, బాలనరసింహులు, హరిబాబు, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## 6వ తేదీ వరకు మద్యం దుకాణం కు దరఖాస్తులు ఎక్సైజ్ సీఐ

**కుప్పం, అక్టోబర్ 3 ప్రభాతవార్త.**

కుప్పం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని శాంతిపురం మండలంలో ప్రభుత్వ మద్యం దుకాణం ఏర్పాటుకు సంబంధించి దరఖాస్తులకు గాను ఈనెల 6వ తేదీ వరకు ఉన్నతాధికారులు గడువు పొడిగించినట్లు కుప్పం ఎక్సైజ్ సీఐ నాగరాజ తెలిపారు. ఆరవ తేదీ అర్ధరాత్రి వరకు ఆసక్తిగల వారు ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తులను చేసుకోవచ్చన్నారు. తిరిగి చెల్లించని 3 లక్షల రూపాయలకు చలానా కట్టి దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఈ నెల 8వ తేదీ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చిత్తూరులో మద్యం షాపుకు సంబంధించి లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా విదేశీయుల వసతి వివరాలు

**- ఎస్పీ తుషార్ డూడి**

**చిత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

విదేశీయులకు ఆశ్రయం కల్పించే హోటల్స్, గెస్ట్‌హౌస్‌లు, గృహ యాజమాన్యాలు, ఆసుపత్రులు, హాస్టళ్ళు, ఆశ్రమాలు, సత్రాలు, విద్యాసంస్థలు ఇతర సంస్థల నిర్వాహకులు యాజమాన్యాలు తప్పనిసరిగా వారి వద్ద ఆశ్రయం పొందే విదేశీయుల రాక, బస, వారు బయలుదేరే వివరాలను ఆన్‌లైన్ డిజిటలైజేషన్ ద్వారా ఎఫ్‌ఆర్‌ఆర్‌ఓలో తప్పనిసరిగా నమోదు చేయాలని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఆన్‌లైన్ డిజిటలైజేషన్ ద్వారా ఎఫ్‌ఆర్‌ఆర్‌ఓలో నమోదు చేసిన వారి వివరాలను ఫారినర్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఎఫ్‌ఆర్‌ఆర్‌ఓ), ఫారినర్స్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఎఫ్‌ఆర్‌ఓ), ఎస్పీలకు 24 గంటల్లోపు తెలియజేయాలన్నారు. వివిధ దేశాల నుండి జిల్లాకు వివిధ పనులు, విద్య, వైద్యం, పర్యటన, ఇతర అవసరాల నిమిత్తం వచ్చే విదేశీయులు, పాస్‌పోర్టు, వీసా, వ్యక్తిగత వివరాలు, వచ్చిన తేదీ తదితర నిర్ధేశిత వివరాలను ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ చట్టం-2025 సెక్షన్-8 ప్రకారం తప్పనిసరిగా వెబ్‌సైట్ ద్వారా నమోదు చేయాలన్నారు. నమోదు చేసిన వివరాలను 24 గంటల్లోపు సంబంధిత కార్యాలయాలకు అందించాల్సిన బాధ్యత వసతి, ఆశ్రయం కల్పించిన సంస్థలపై వుందని ఎస్పీ తెలిపారు. అలా కాకుండా విదేశీయుల వివరాలను నిర్ధేశిత పోర్టల్ ద్వారా నమోదు చేయకుండా నిబంధనలను ఉల్లంఘిస్తే యాజమాన్యాలపై ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ చట్టం-2025 సెక్షన్(23బి) ప్రకారం రూ.50 వేల నుండి రూ.1 లక్ష వరకు జరిమానా లేదా 2 నుండి 7 సంవత్సరాల జైలు లేదా రెండు శిక్షలు విధించే అవకాశం వుంటుందన్నారు.

## ఇంటి నుండి వచ్చేసిన యువతిని తల్లితో కలిపిన మహిళా ఎస్ఐ

**చిత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



ఇంట్లో మనస్పర్థలు రావడం తో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి బయలుదేరి చిత్తూరు చేరుకున్న ఓ యువతిని మహి ళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ కరీ మున్నీసా యువతి తల్లిని అప్ప గించారు. మదనపల్లికి చెందిన దివ్యతేజ అనే యువతి కుటుం బసభ్యులతో మనస్పర్థలు రావడంతో ఇంటి నుండి వచ్చేసింది. ఇంటి నుండి వచ్చేసిన దివ్యతేజ నేరుగా చిత్తూరు మహిళా పోలీస్ స్టేషన్ చేరుకుంది. మహిళా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన యువతి దివ్యతేజను స్టేషన్ ఎస్ఐ కరీమున్నీసా, సిబ్బంది విచారించారు. దివ్యతేజ తనది మదనపల్లి అని, తన తల్లి పేరు దేవి అని వివరాలను మహిళా పోలీసులకు వెల్లడించింది. దీంతో స్పందించిన ఎస్ఐ కరీమున్నీసా మదనపల్లి నుండి దివ్యతేజ తల్లి దేవిని చిత్తూరు మహిళా పోలీస్ స్టేషన్‌కు రప్పించింది. ఆపై తల్లి దేవితో పాటు యువతి దివ్యతేజకు కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సమస్యలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలని, ఎదైనా సమస్య వస్తే కుటుంబసభ్యులతో చర్చిస్తే పరిష్కారం లభిస్తుందని ఎస్ఐ కరీమున్నీసా తల్లికుతూళ్ళకు సూచించారు. కౌన్సెలింగ్ అనంతరం దివ్యతేజను ఆమె తల్లి దేవికి పోలీసులకు అప్పగించి సురక్షితంగా మదనపల్లికి పంపారు. ఈ ఘటనపై ఎస్పీ తుషార్ డూడి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ కరీమున్నీసాను అభినందించారు.

## పాల్యం కొండ అభివృద్ధికి సహకారం

**గుడిపాల, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పాల్యంకొండ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు, కమిటీ సభ్యులు పూర్తి సహకారం అందించాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు గుర్రప్పనాయుడు, ఉపాధ్యక్షులు మోహన్ నాయుడులు అన్నారు. పాల్యంకొండ ఆలయ అభివృద్ధిపై శనివారం సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు గుర్రప్పనాయుడు, ఉపాధ్యక్షులు మోహన్‌నాయుడులు మాట్లాడుతూ పాల్యంకొండలో ఇప్పటికే 276 మెట్లు నిర్మించి పూర్తి చేశామని, మరో 70 మెట్లు నిర్మించాల్సి వుందన్నారు. కార్తీకదీపం ఉత్సవానికి తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, దీనికి ముందస్తు చర్యలుగా

# చిత్తూరు డివిజన్

**చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,**

## గోవిందరాజుల గుట్ట ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే విరాళం

**- కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గురజాల**

**చిత్తూరురూరల్, అక్టోబరు 3 ప్రభాతవార్త:**



చిత్తూరు రూరల్ మండలం దిగువమాసాపల్లి పరిధిలోని శ్రీ గోవిందరాజుల గుట్టపై వెలసిన శ్రీవారి పాదాల వద్ద పెరటాసి నెల మూడవ శనివారం పురస్క రిం చుకొని నిర్వహించిన కళ్యా ణోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పాల్గొ న్నారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీవెంకటేశ్వర స్వామి పాదాలకు అభిషేకం నిర్వహించి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వావమి కళ్యాణ ఉత్సవాన్ని తిలకించి పూజలు చేసారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల విన్నపం మేరకు ఆలయ అభివృద్ధికి తన వంతుగా రూ. 6కోట్ల మేర విరాళం ఇస్తానని ప్రకటించారు. తితిదే నిధులతో ఆలయాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ముందస్తు డిపాజిట్ కోసం నిధఉలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చంద్రప్రకాష్, జయచంద్రనాయుడు, రఘు, మనోజ్, మోహన్, గిరి, బాబు, జగదీశ్వరనాయుడు, రాజేంద్రనాయుడు, సుధా, కుమార్, నీరజాక్షులనాయుడు,గ్రీష్మ, సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

**కాణిపాకం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో అమ లవు తున్న శాశ్వత నిత్యాన్న దాన పథకానికి ఓ భక్తుడు శని వారం లక్ష రూపాయలను విరా ళంగా అందజేశారు. ఈమేరకు కడపకు చెందిన గిరిధర్ రెడ్డిరాజీవ్ అనే భక్తుడు నిత్యాన్నదాన పథకానికి 1,01,116 రూపాయలను విరాళంగా అందజే శారు. దాతలు విరాళ మొతా న్ని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్‌కు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గణనాధునికి 'అన్నవరం సత్యన్న' పట్టువస్త్రసాలు సమర్పణ

**కాణిపాకం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయ కస్వామి దేవస్థానంలో జరుగు తున్న స్వామివారి వార్షిక బ్ర హ్మో త్సవాల్లో భాగంగా శని వారం అన్నవరం శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి దేవ స్థానం తరపున స్వామి, అమ్మ వార్లకు పట్టువస్త్రాలను అందజే శారు. ప్రతి ఏటా కాణిపాకం దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నవరం దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు శనివారం అన్నవరం ఆలయ సూపరెండెంట్ లక్ష్మీనారాయణ, ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ, పాలకమండలి సభ్యులు కాణిపాకం ఆలయం ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ ఈఓ కె.పెంచల కిషోర్‌లతో కలసి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ఈమేరకు పట్టువస్త్రాలను స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో అందజేశారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారం ఎదుట వుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాణిపాకం ఆలయ పాలకమండలి సభ్యులు కృష్ణవేణి, సునీత, రాజ్య లక్ష్మీ, వసంత,ఏఈఓధనుంజయ,సూపరెండెంట్‌లుకోదండపాణి, వాసు,అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల దంపతులచే పట్టువస్త్రాలు సమర్పణ

**కుప్పం, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



మండలంలోని బేటరాయ సా ్వమి కొండ వద్ద శనివారం టిటిడి అధ్వర్యంలో జరిగిన శ్రీవారి కళ్యాణోత్సవంకు గాను ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ దంపతులు స్వామివారికి పట్టువ స్త్రాలు సమర్పించారు. మేళతాళాల మధ్య పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చి వేదపండితులకు అందజేశారు.

## నేడు హౌసింగ్ లబ్దిదారులకు మంజూరు పత్రాలు

**-కమీషనర్ శ్రీనివాసరావు**

**కుప్పం, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



కుప్పం మున్సిపల్ పరిధిలో ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌కు సంబంధించి 189మంది అర్హులైన లబ్దిదారులకు ఆదివారం మునిసిపల్ కార్యాలయ ఆవరణలో గృహ మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందని కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంకు ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, సిఎం పిఎ శ్రీకాంత్, మునిసిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ హాజరవుతారన్నారు. లబ్దిదారులు ఉదయం పదిగంటలకల్లా మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకోవాలని కోరారు.

## శ్రీబేటరాయస్వామికి విశేష పూజలు

**కుప్పం, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



మండలంలోని బేటరాయస్వామి కొండపై వెలసిన శ్రీబేటరా య స్వామి వారికి శనివారం విశేష పూ జలు నిర్వహించారు. పెర టాసి మాసం మూడో శనివారం కావడంతో స్వామివారికి విశేషం గా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు స్వామివారి ఆలయానికి భక్తులు వేల సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. స్వామివారిని ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ దర్శించుకుని పూజలు చేశారు.

## ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవాలు

**శాంతిపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం అంగన్‌వాడీ ఉత్సవాలను ఘన ంగా నిర్వహించారు. బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు కాశీనాథ్, దేశం నేతలు గోవిందరాజులు, బాలకృష్ణ, కుమార్‌లు నడింపల్లి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాలను మరింత పటిష్టం చేస్తున్నాయన్నారు. పిల్లలు, మహిళలు, గర్భిణులు, బాలికలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నాయన్నారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బందిని సత్కరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుగుణ పాల్గొన్నారు.

# రీసర్వే పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి

## సిఎల్ఏ కమిషనర్ జీ.జయలక్ష్మి



తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 3 ప్రభాతవార్త: జిల్లాలో కొనసాగుతున్న భూముల రీసర్వే పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని రెవెన్యూ ఉన్నతాధికారులు తహసీల్దార్లు, ఆర్డీవోలు, సంబంధిత అధికారులను సిసిఎల్ఏ కమిషనర్ జీ.జయలక్ష్మి ఆదేశించారు. శనివారం తిరుపతి కలెక్టరేట్ రీసర్వేతో పాటు పట్టాదార్ పాస్‌బుక్‌ల పంపిణీ, మ్యుటేషన్లు, ఈకేవైసీ, వెబ్‌ల్యాండ్ పోస్టింగ్, పి జిఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తో కలిసి సిసిఎల్ఏ కమిషనర్ జీ. జయలక్ష్మి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, డీ.ఆర్.ఓ నరసింహులు, రెవెన్యూ అధికా రులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎల్ఏ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో 1,034 గ్రామాలలో 15,01,809.99 ఎకరాల విస్తీర్ణంలో రీసర్వే ప్రక్రియను మార్చి 2027 నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయిన గ్రామాలను తదుపరి లాగిన్ దశలకు వేగంగా తరలించి, వెబ్‌ల్యాండ్ పోస్టింగ్ ,పాస్‌బుక్ పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. మ్యుటేషన్ కేసులను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ దరఖాస్తులు ఎస్ఎల్ఏ దాటకుండా పరిష్కరించడంతో పాటు, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులను వేగంగా క్లియర్ చేయాలని ఆదేశించారు. తాజా వివరాల ప్రకారం జిల్లాలో 168 బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. అసైన్డ్ భూములు, ఫ్రీహోల్డ్,అటవీ భూ ములు, సదాబైనామా, స్వాధీనం తదితర క్లిష్టమైన రెవెన్యూ సమస్యలను సంబంధిత నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం క్షేత్రస్థాయి విచారణతో పరిష్కరించాలని సూచించారు. ఆర్ ఎస్ ఆర్ రికార్డుల్లోని విస్తీర్ణాన్ని నిబంధనలకు విరుద్ధంగా మార్చరాదని స్పష్టం చేశారు. రీసర్వే పూర్తయిన గ్రామాలను పట్టాదార్ పాస్‌బుక్ పంపిణీ సైకిళ్లతో అనుసంధానం చేసి, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ సైకిళ్లకు నిర్దేశించిన గ్రామాలను సమయానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. వెబ్‌ల్యాండ్ పోస్టింగ్ పూర్తయిన గ్రామాల్లో పాస్‌బుక్‌ల పంపిణీ పూర్తయ్యే లా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న గ్రామాలను గుర్తించి ప్రతి మండలం తన సొంత కార్యాచరణ పట్టికను రూపొందించుకోవాలని సూచించారు. పాస్‌బుక్ పంపిణీతో పాటు ఈకేవైసీ ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని తెలిపారు. 20 సంవత్సరాలు అర్హత కలిగిన ఫ్రీహోల్డ్ దరఖాస్తులు నిర్దేశిత ఆన్‌లైన్ విధానం ద్వారా స్వీకరించి, పాత డికెటి పట్టా, అడంగల్ తదితర రికార్డులను పరిశీలించి కేసు వారీగా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అటవీ భూములు, రిజర్వ్ ఫారెస్ట్ పరిధి, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు తదితర అంశాల్లో సంబంధిత అటవీ శాఖతో సమన్వయం చేసుకుని, చట్టపరమైన నిబంధనల ప్రకారం మాత్రమే చర్యలు చేపట్టాలని స్పష్టం

# తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత ... కళ్యాణ వెంకన్న

### పెరటాశి మాసం, మూడవ శనివారం పోటెత్తిన భక్తజనం



చంద్రగిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. పెరటాశి మాసం మూడవ శనివారం హిందువులు అత్యంత పవిత్రమైన పండుగ రోజుగా వెంకటేశ్వర స్వామి వారికి పిండివంటలు సమర్పించి కుటుంబ సభ్యులంతా కలసి గోవిందలు పెడుతూ మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా ఇంటిల్లపాది ఆలయానికి చేరుకుని ఆలయ ఆవరణలో పిండి దీపాలు వెలిగించి స్వామి వారిని ఆరాధించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. వేలాదిగా భక్తులు తరలి రావడంతో ఆలయం కిటకిటలాడింది. దీంతో ఆలయ అధికారులు భక్తులకు లఘుదర్శనం ఏర్పాటు చేసి ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. సాయంత్రం స్వామి వారు తన దేవేరులతో తిరుచ్చి వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాద్, సూపరింటెండెంట్‌లు హరికృష్ణ, రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ద్వారక మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు నారాయణా చార్యులు, పార్ధసారధి స్వామి, ఓఎస్‌లు మోహన్ నాయుడు, దిలీప్ రెడ్డి, అర్చకులు, ఆంజనేయా చార్యులు, సెక్యూరిటీ కేశవులు రెడ్డి, ఇతర సిబ్బంది భక్తులకు సేవలందించడంలో నిమగ్నమయ్యారు.

# తెప్పోత్సవంకు భారీ ఏర్పాట్లు



కాణిపాకం, అక్టోబర్ 3 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగే తెప్పోత్సవంకు దేవస్థానం భారీ ఏర్పాట్లు చేపట్టింది. తెప్పోత్సవం బ్రహ్మోత్సవాల్లో చివరి ముఖ్యమైన ఉత్సవ రోజు. ఉత్సవాల్లో చివరిరోజు అయిన తెప్పోత్సవంకు అత్యంత ప్రాముఖ్యత వుంది. ఈనేపథ్యంలో ఈతెప్పోత్సవంను అత్యంత ఘనంగా నిర్వహించడానికి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేసింది. ఇందులో భాగంగా స్వామివారికి నిర్వహించే తెప్పోత్సవంకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌర్యం కలుగకుండా దేవస్థానం వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టింది. అలాగే స్వామివారు తెప ్పలపై విహరించే స్వామివారి పుష్కరిణిని నీటితో నింపి సిద్ధం చేశారు. తెప్పోత్సవంను భక్తులందరూ తిలకించే విధంగా పుష్కరిణి వద్ద బారికేడ్లు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనితో పాటు భక్తులందరికి ఆలయంలో త్వరితగతిన స్వామిదర్శనం కల్పించేందుకు కావలసిన ఏర్పాట్లను అధికారులు చేపట్టారు. ఈమేరకు ఆలయ పుష్కరిణిలో అధికారులు తెప్పలపై ట్రైలర్ నిర్వహించి పరిశీలించారు. తెప్పోత్సవంను అత్యంత ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ పెంచల కిషోర్ తెలిపారు.

# వారం రోజుల క్రితం పూడ్చిన మృతదేహానికి రీ-పోస్టుమార్టం

### - తల్లి తన కుమారుడిని హత్య చేశారని ఫిర్యాదు చేయడంతో రంగంలో దిగిన యాదమరి పోలీసులు

చిత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త: యాదమరి మండలం ఆరిమాకులపల్లి గ్రామంలో వారం రోజుల క్రితం మృతి చెందిన ఓ వ్యక్తి మృతదేహానికి యాదమరి ఎస్ఐ ఈశ్వరయ్య, తహసిల్దారు పార్థసారథి ఆధ్వర్యంలో వైద్యులు శనివారం పోస్టుమార్టం నిర్వహించారు. వారం రోజుల క్రితం యాదమరి మండలం ఆరిమాకులపల్లి గ్రామంలో శేఖర్(32) మృతి చెందాడు. ఈ మేరకు అతని మృతదేహంను తల్లిదండ్రులు, బంధువులు వారి పొలంలోని పూడ్చిపెట్టారు. అయితే తన కుమారుడిని హత్య చేశారని తల్లి ఆరోపించి పోలీసులను ఆశ్రయించడంతో పోలీసులు తల్లి ఫిర్యాదు మేరకు మృతి చెందిన శేఖర్ కేసును అనుమానస్పద మృతిగా నమోదు చేసి మృతదేహంను పోస్టుమార్టం నిర్వహించాలని నిర్ణయించి వైద్యులకు సమాచారం అందించారు. వివరాలిలా వున్నాయి. గత నెల 16వ తేదీన ఆరిమాకులపల్లి గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగింది. వినాయక నిమజ్జన కార్యక్రమానికి ఇంటి నుండి రాత్రి 9 గంటలకు వెళ్ళి తిరిగి రాత్రి 11 గంటలకు ఇంటికి చేరుకున్నాడు. వినాయక నిమజ్జన కార్యక్రమం నుండి ఇంటికి వచ్చిన శేఖర్ భయాందోళనలతో గడుపుతూ తీవ్ర అనారోగ్యానికి గురై నాలుగు రోజుల పాటు ఇంట్లోనే వున్నాడు. ఈ క్రమంలో గత నెల 24వ తేదీన శేఖర్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అతనిని చికిత్స నిమిత్తం తల్లి యశోదమ్మ తరలించింది. అయితే శేఖర్‌ను తీసుకుని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరే లోపే శేఖర్ మృతి చెందాడు. ఈ మేరకు వైద్యులు శేఖర్ మృతి చెందినట్లు నిర్ధారించడంతో శేఖర్ మృతదేహంను ఇంటికి తీసుకువచ్చి వారి పొలంలో పూడ్చి పెట్టారు. ఈ క్రమంలో గ్రామస్తులు వినాయ నిమజ్జనం సందర్భంగా శేఖర్‌పై కొంతమంది దాడి చేశారని, ఆ దాడిలో శేఖర్ తీవ్రంగా గాయపడటంతోనే మృతి చెందాడని శేఖర్ తల్లి యశోదమ్మకు చెప్పడంతో ఆ మేరకు తన కుమారుడు శేఖర్‌ను హత్య చేశారని భావించి యశోదమ్మ శనివారం యాదమరి ఎస్ఐ ఈశ్వరయ్యకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ ఈశ్వరయ్య తహసిల్దారు పార్థసారథితో పాటు పోస్టుమార్టం నిర్వహించడానికి వైద్యులకు సమాచారం అందడంతో శనివారం వైద్యులు మృతి చెందిన శేఖర్ మృతదేహానికి పూడ్చి పెట్టిన ప్రదేశం నుండి బయటికి తీసి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు వైద్యుల నివేదిక, సాక్షుల వాంగ్మూలాలు, అందుబాటులో వున్న ఇతర ఆధారాలను పరిగణనలోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ ఈశ్వరయ్య వెల్లడించారు.

### పెరటాసి మాసంలో...

# భక్తి పారవశ్యంతో నగర సంకీర్తన



తిరుపతి,అక్టోబర్ 3ప్రభాతవార్త: పుణ్యక్షేత్రం తిరుపతి నగరంలో పెరటాసి మాసం మూడవ శనివారం గోవిందనామాలతో భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. మహావిష్ణువుకు, వేంకటేశ్వర స్వామికి అత్యంత ప్రీతికరమైన పెరటాసి మాసం ప్రారంభం కావడంతో నగర సంకీర్తనకు ప్రత్యేక శోభ సంతరించుకుంది. ఈ పవిత్ర మాసంలో వచ్చే ఐదు శనివారాలు గోవింద నామస్మరణ, భజనలు, నగర సంకీర్తనలో పాల్గొంటే స్వామివారి అనుగ్రహం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సర్వమంగళాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. తిరుపతి నగరంలో నిర్వహించిన నగర సంకీర్తన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో, నుదుటిపై గోవింద నామాలతో గోవిందరాజస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్నారు. గోవింద... గోవింద...నామస్మరణతో తిరుపతి వీధులన్నీ మారుమోగాయి. ప్రతి శనివారం నగర సంకీర్తనలో పాల్గొని వేంకటేశ్వర స్వామిని స్మరించడం ద్వారా కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం, ఆధ్యాత్మిక శాంతి, సకల శుభాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొండమునాటి దశరధ రెడ్డి, నైనారుజగదీష్, ప్రవచనకర్త చంద్రమోళి, మునినాథరెడ్డి, విశ్రాంత టీచర్ విజయ్ భాస్కర్ రెడ్డి, కృష్ణంరాజు, గుండాల గోపీనాథ్‌రెడ్డి, చిత్రపు హనుమంతరావు, మిట్టపల్లి బ్రహ్మానందరెడ్డి, పురుషోత్తం యాదవ్, మురళి, పొన్నాల జెజిరెడ్డి, రాజేంద్రన్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, వాసుదేవరెడ్డి, అరుణమ్మ, జయమ్మ, విజయకుమారి, అమరావతి, పావని, ఉషశ్రీ, రేవతి, ఉమాజీ, పద్మ, వై.పద్మావతి, ధనమ్మ, కల్పన, నాగరాజమ్మ, పద్మావతి, కళ్యాణి, సుశీలమ్మతో పాటు నగర సంకీర్తన మండలి సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తిరుపతి రూరల్ డిఎస్పీగా జగదీశ్‌నాయక్



తిరుపతి,అక్టోబర్ 3ప్రభాతవార్త: తిరుపతి రూరల్ డీఎస్పీగా జగదీశ్‌నాయక్ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదలీల్లో ఇక్కడ పనిచేస్తున్న ప్రసాద్ స్థానంలో నియమితులైన నాయక్ శనివారం రూరల్ డీఎస్పీగా ఎంఆర్‌పల్లిలోని కార్యాలయంకు చేరుకున్నారు. సిఐ మద్దయ్యాచారి స్వాగతం పలికారు. ఆయన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టి మత్తుపదార్థాల నియంత్రణ, గంజాయి నిర్మూలన, శాంతిభద్రతలు, నేరాలనియంత్రణపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఏఎస్పీలు రవిమనోహరచారి, శ్రీనివాసులు, శ్రీలతను మర్యాదపూర్వకంగా కలిశారు.

## పిఎం సూర్యఘర్ పై ప్రత్యేక పిఎం

# సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై అవగాహన

### -అక్టోబరు 17 వరకు "సేవా సేతు క్యాంప్"




ప్రభాతవార్త-తిరుపతి:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై ప్రజల్లో అవగాహన కల్పించి, రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ వ్యవస్థల ఏర్పాటును ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి శనివారం తెలిపారు. ఎస్పీడిసిఎల్ పరిధిలోని 9 జిల్లాల్లో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17వతేదీ వరకు సేవా సేతుఖి క్యాంప్‌ను నిర్వహించడం జరుగుతోందన్నారు. పిఎం సూర్యఘర్ పథకం ద్వారా గృహ వినియోగదారులు తమ ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని, సౌర విద్యుత్‌ను వినియోగించుకోవచ్చని తెలియజేశారు. తద్వారా సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవడంతో పాటు విద్యుత్ బిల్లుల భారాన్ని కూడా తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

**-కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ**

పిఎం-సూర్యఘర్ పథకం కింద రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 1 కిలోవాట్ సామర్థ్యానికి 30వేల రూపాయలు ,రెండు కిలోవాట్ల సామర్థ్యానికి రూ.60,000, మూడు కిలోవాట్ల సామర్థ్యానికి 78వేలు సబ్సిడీని అందిస్తుందని తెలిపారు. అర్హత కలిగిన గృహ వినియోగదారులు ఈ పథకం ద్వారా లభించే సబ్సిడీ ప్రయోజనాలను పొందవచ్చున్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# 24 గంటల అఖండ హరినామ సంకీర్తన



తిరుపతి రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త : తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం గ్రామంలో వెలసిన శ్రీ కోదండరామాలయంలో హరినామ సంకీర్తన కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పెరటాసి నెల మూడో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రీతిపాత్రమైన సందర్భంగా ఈ ప్రత్యేక భజన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి శనివారం సాయంత్రం 6 గంటల వరకు నిరంతరాయంగా 24 గంటల పాటు "హరే రామ హరే కృష్ణ" భజనలు మార్మోగాయి. సుమారు ఐదు గ్రామాల భజన బృందాలు పాల్గొని భక్తి గీతాలతో ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక వాతావరణంగా మార్చాయి. ఆలయాన్ని ప్రత్యేక విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించడంతో పాటు అరటి, మామిడి ఆకుల తోరణాలతో ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం శనివారం రాత్రి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించగా గ్రామం మొత్తం భక్తి పరవశంలో మునిగిపోయింది.

# శ్రీ వెంకటేశ్వరుని శాకంబరీ అలంకారం



సూళ్లూరుపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీమద్ వెంకట రామమూర్తి దేవస్థానంలో పెరటాసి నెల మూడవ శనివారాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామికి శాకంబరీ అలంకారం చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేకువ జాము నుంచే శాకంబరీ అలంకార శోభితుడైనస్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో దేవస్థానానికి చేరుకున్నారు. దర్శనానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. దేవస్థాన అర్చకులు వినుకొండ అనంత కుమార్ దీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అలాగే షార్ బస్టాండ్ సమీపంలోని శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారికి పూలతో ప్రత్యేక అలంకారం చేశారు. ఈ సందర్భంగాస్వామివారికి ప్రత్యేకంగా పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు కార్తిక స్వామి ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి.

# స్థానిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించండి

### -రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు



పుత్తూరు, అక్టోబరు 3 ప్రభాతవార్త : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నగరి నియోజకవర్గ ఓటర్లంతా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలోని ఎంబి రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ వార్డు సభ్యుడి నుంచి మునిసిపల్ కౌన్సిలర్, ఛైర్మన్ వరకూ అన్ని పదవులు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకునేలా పార్టీ క్యాడర్ కష్టపడి పనిచేయాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అత్యధిక మెజార్టీతో గెలవడం వల్ల వైసిపి అభ్యర్థి రోజా రాజకీయంగా అథః పాతాళానికి వెళ్లిపోయారని తెలిపారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపికి వార్డు సభ్యుడి పదవి కూడా దక్కకుండా చేస్తే ఆమెకు రాజకీయ భవిష్యత్ వుండదని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో టిడిపి అధికారంలో వున్నందున స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రంలోనూ, స్థానిక సంస్థల్లోనూ ఒకే పార్టీ అధికారంలో వుంటే అభివృద్ధికి డోకా వుండదని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు ఇ.రవి నాయుడు, ఎబ్బారి హరినాథ్‌బాబు, మణికంఠ, విజయ్, పోతుగుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకంలో ఆకట్టుకున్న ప్రత్యేకాలంకరణ



కాణిపాకం, అక్టోబర్ 3 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం జరిగిన పుష్పపల్లకిసేవ సందర్భంగా ఆలయంలో చేపట్టిన విశేషాలంకరణ భక్తులను ఎంతో ఆకట్టుకుంది. పుష్పపల్లకిసేవ సందర్భంగా ప్రధాన ఆలయాన్ని వివిధ రకాల స్వదేశీ, విదేశీజాతి పుష్పాలతో శోభాయమానంగా చక్కగా అలంకరి ంచారు. ఈసందర్భంగా నూతన ప్రధాన ఆలయం, బంగారు ద ్వజస్థంభం, గర్భాలయం, అంత్రాలయం, అర్ధమండపం, ఆన్వేటి మండపం, సుపథమండపం, అలంకార మండపంలను వివిధ రకాల పుష్పాలు, మామిడితోరణాలు, అరటిచెట్లుతో సర్వాంగసుందరంగా అలంకరించారు. ముఖ్యంగా బంగారుధ్వజ స్థంభంకు చేసిన ప్రత్యేకాలంకరణ మరింత ఆకర్షణగా నిలిచింది. అలాగే ప్రధాన ఆలయంలోని అంత్రాలయం, అర్థమండపంలను పలు రకాల పత్రాలు, పుష్పాలతో అద్భుతంగా అలంకరించారు.

# హోరెత్తించిన సాంస్కృతిక కార్యక్రమాలు



కాణిపాకం, అక్టోబర్ 3 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం భక్తుల కాలక్షేపం నిమిత్తం ఏర్పాటు చేసిన పలురకాల వైవిద్యభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలు కాణిపాకంలో హోరెత్తించాయి. శనివారం జరిగిన పుష్పపల్లకిసేవ సందర్భంగా స్థానిక ఆస్థాన మండపం, శ్రీవరరాజస్వామి ఆలయం, శ్రీమణికంఠేశ ్వరా లయంలలో దేవస్థానం, ఉభయదారుల సంయుక్త ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాష్ట్రంలోని ప్రముఖ కళాకారులచే ఉదయం నుండి రాత్రి వరకు పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈమేరకు హరికథలు, భక్తిగీతాలు, కూచిపూడి, భరతనాట్యం, పౌరాణిక నాటక ప్రదర్శనలు, శివకోటి, కోలాటాలు, చెక్కభభజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే శ్రీవరదరాజస్వామి ఆలయంలో చెక్కభజనలు, శివాలయంలో శివకోటి కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి.

# కాణిపాకంలో నేడు (ఆదివారం)

### పగలు : అభిషేకం -రాత్రి : తెప్పోత్సవం

ఉభయదారులు : కీ॥శే॥ శ్రీ గాలి పుండరీకనాయుడు,వారి కుమారుడు శ్రీగాలి శేషాచలంనాయుడు కాకర్లవారిపల్లె, కీ॥శే॥ శ్రీ.ఆర్.శేషాద్రినాయుడు అండ్ బ్రదర్స్, కాకర్లవారిపల్లె, కీ॥శే॥ జి.హనుమంత నాయుడు వారి కుమారులు, అడపగుండ్లపల్లె, కీ॥శే॥ యం.రామకృష్ణారెడ్డి గారి కుమారుడు ఎం.జగన్నాథరెడ్డి, కాణిపాకం, శ్రీ గురుజాల దామోదరనాయుడు, కొత్తపల్లె, కీ॥శే॥ చల్లగుండ్ల దామోదరనాయుడు వారి కుమారులు, కాకర్లవారిపల్లె, శ్రీగురుజాల ఆనందనాయుడు అండ్ బ్రదర్స్ దిగువ మారేడుపల్లె, శ్రీలంకిపల్లె మోహన్‌బాబు, 44 బొమ్మసముద్రం. స్థానిక ఆస్థాన మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు: ఉదయం 10 గంటల నుండి అర్ధరాత్రి వరకు పలు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ కళాకారులచే భక్తిసంగీతం,హరికథలు, కూచిపూడి, భరతనాట్యం, పౌరాణిక నాటక ప్రదర్శన, కోలాటాలు, చెక్కభజనలు, వంటి సాంస్కృతిక ప్రదర్శనలు

# ఏఐ వచ్చినా.. వాస్తవ నిర్ధారణ తప్పనిసరి

## గ్రామీణ విలేకరులకు పునశ్చరణ తరగతులు.. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి రిపోర్టింగ్‌కు పిలుపు




తిరుపతి విద్య, జూలై 3 ప్రభాతవార్త

వార్తను వేగంగా అందించడం కంటే అది వాస్తవమా కాదా అన్నది నిర్ధారించడమే జర్నలిజంలో కీలకమని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ అన్నారు. కృత్రిమ మేధ ఆధారిత సమాచార వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్వీ విశ్వవిద్యాలయం సెనేట్‌హాల్‌లో సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా గ్రామీణ విలేకరులకు నిర్వహిస్తున్న రెండు రోజుల పునశ్చరణ తరగతుల్లో ఆయన పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే విలేకరులకు స్థానిక సమస్యలపై ప్రత్యక్ష అవగాహన ఉంటుందని, అదే వారి బలమని ఆలపాటి సురేష్‌కుమార్ పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాస్తవాలను సేకరించి, సంబంధిత వర్గాల అభిప్రాయాలతో కథనాలను రూపొందించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో విలేకరులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా జర్నలిస్టులు కొత్త నైపుణ్యాలను నిరంతరం నేర్చుకోవాలని సూచించారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పాత్రికేయులు వ్యవహరించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికంగా గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పరిష్కారానికి దోహదపడాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే అంశాలకు వార్తల్లో ప్రాధాన్యం ఇవ్వాలని, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్‌తో సమాజానికి మేలు చేయాలని పేర్కొన్నారు. జర్నలిస్టులకు అవసరమైన కనీస సౌకర్యాల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానన్నారు.కృత్రిమ మేధ వినియోగంపై విజయ్‌కుమార్ కుర్రా విలేకరులకు అవగాహన కల్పించారు. చాట్‌జీపీటీ, జెమిని, క్లాడ్, గ్రోక్ వంటి ఏఐ సాధనాలను వార్తల రూపకల్పన, హెడ్‌లైన్లు, ఇంటర్వ్యూ ప్రశ్నలు తదితర అవసరాలకు ఉపయోగించుకోవచ్చన్నారు. అయితే ఏఐ అందించిన సమాచారాన్ని నేరుగా నమ్మకుండా స్వతంత్రంగా వాస్తవ నిర్ధారణ చేసిన తర్వాతే వార్తల్లో వినియోగించాలని స్పష్టం చేశారు. ఫొటోల ఆధారంగా సమాచారాన్ని పరిశీలించేందుకు గూగుల్ లెన్స్ వంటి సాధనాలను ఉపయోగించుకోవచ్చన్నారు. స్పష్టమైన ప్రశ్నలు, ప్రాంప్ట్‌లు రూపొందిస్తే ఏఐ నుంచి మెరుగైన ఫలితాలు పొందవచ్చని వివరించారు. వ్యక్తిగత, సున్నితమైన సమాచారాన్ని ఏఐ సాధనాల్లో నమోదు చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.సీనియర్ జర్నలిస్ట్ సురేష్ పిళ్లై మాట్లాడుతూ పాఠకుడిని కథనంతో అనుసంధానించే శక్తి మానవీయ కోణానికి ఉందన్నారు. సమస్యకు సంబంధించిన వ్యక్తులను నేరుగా కలిసి వారి అనుభవాలను తెలుసుకుని కథనాలు రూపొందించాలని సూచించారు. విషాద ఘటనలకే మానవీయ కోణాన్ని పరిమితం చేయకుండా విజయగాథలు, కళలు, నైపుణ్యాలు, స్ఫూర్తిదాయక వ్యక్తుల జీవితాలను కూడా కథనాలుగా మలచవచ్చన్నారు. సాధారణ వార్తకు మానవీయ కోణాన్ని జోడించడం ద్వారా మరింత ప్రభావవంతమైన కథనాన్ని రూపొందించవచ్చని తెలిపారు. రాజ్యాంగం-పత్రికా చట్టాలపై సీనియర్ జర్నలిస్ట్ డా. టి. జనార్దన్ అవగాహన కల్పించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ద్వారా లభించిన భావప్రకటన స్వేచ్ఛతో పాటు ఆర్టికల్ 19(2)లోని పరిమితులపై జర్నలిస్టులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వార్తలను ప్రచురించే ముందు వాస్తవ నిర్ధారణ, చట్టపరమైన నిబంధనలు, వృత్తిపరమైన ప్రమాణాలను పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.రెండు రోజుల పునశ్చరణ తరగతుల్లో గ్రామీణ జర్నలిజం, ఏఐ వినియోగం, మానవీయ కథనాలు, రాజ్యాంగం-పత్రికా చట్టాలు తదితర అంశాలపై నిపుణులు విలేకరులకు అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో విశాలాంధ్ర బ్యూరో చీఫ్ డా. ఎం. ప్రసాద్, జిల్లా విలేకరులు, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థినులు, సి.ఆర్. మీడియా అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## పనికిరాని వస్తువుల విక్రయం టెండర్ల తేదీల్లో మార్పు

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు..



.తిరుపతి కలెక్టరేట్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పనికిరాని వస్తువుల విక్రయ టెండర్ల తేదీ మార్పు చేయడం జరిగింది అక్టోబర్ 5వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు ప్రక్రియ ప్రారంభం అవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు శనివారం తెలిపారు. తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న పనికిరాని వస్తువుల విక్రయం, టెండర్ల ప్రారంభం మరియు ఖరారు ప్రక్రియకు సంబంధించి గతంలో నిర్ణయించిన తేదీలో మార్పు చేసినట్లు తెలిపారు. పాలనాపరమైన కారణాల దృష్ట్యా, గతంలో సెప్టెంబర్ 30న నిర్వహించాల్సిన టెండర్ల ప్రారంభం, ఖరారు ప్రక్రియను అక్టోబర్ 5 వ తేదీ సోమవారం సాయంత్రం 4.00 గంటలకు వాయిదా వేసినట్లు వెల్లడించారు.ఈ టెండర్ల ప్రక్రియ తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ చైర్మన్ సమక్షంలో నిర్వహించబడుతుందన్నారు.

## ఏడాది పాటు దళిత ఆలయ శతాబ్ది ఉత్సవాలు

- ఓబిసి రిజర్వేషన్లు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ చింతా మోహన్

తిరుపతి హెల్త్, అక్టోబర్ 3, ప్రభాతవార్త



సుమారు 100 సంవత్సరాల క్రితం పంచమి రోజున చిన్నప్పన్ కుమారుడు దాసరి మురుగయ్యను తిరుచనూర్ ఆలయ ప్రవేశాన్ని అడ్డుకొని 295 సెక్షన్ కింద అరెస్టు చేసి తిరుపతి సబ్ జైల్లో పెట్టారని, రామస్వామి అయ్యర్ వాదనాల తరువాత సెక్షన్ 295 కింద విడుదల చేశారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతామోహన్ ఆరోపించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చింతా మోహన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ 33 మంది దళితులకు ఆలయ ప్రవేశం కల్పించడం జరిగిందన్నారు. అక్టోబర్ 13వ తేదీ దళితుల హిందూ దేవాలయాల ప్రవేశం శతాబ్ది ఉత్సవాలు ఏడాది పాటు తిరుపతిలో నిర్వహిస్తున్నామని చెప్పారు. అక్టోబర్ 13వ తేదీన 33 మందితో ఆలయ ప్రవేశం, దర్శనం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమానికి దేశంలో మానవత్వం కోరుకునే నాయకులందరూ పాల్గొంటారని చెప్పారు. రాజ్యాంగ బద్ధంగా పనిచేయాల్సిన సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ దొంగలాగా పని చేస్తున్నదని ఆరోపించారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 46 చాలా ముఖ్యమైనదని, ఎస్సీ ఎస్టీలకు ఆర్థికంగా సామాజికంగా ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందించాలని, ఎస్సీ ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మూసివేయడం రాజ్యాంగ విరుద్ధమని, చేసిన తప్పును రెండు నెలలలోపు సరిదిద్దుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఓబీసీలకు రిజర్వేషన్ 27 శాతం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీకే దక్కుతుందన్నారు. ఓబిసి రిజర్వేషన్ వలన విద్య, ఉద్యోగాలలో, మెడికల్ సీట్లలో, అవకాశం పొంది ఉన్నత స్థానాలలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవి, తేజోవతి, శాంతి యాదవ్, మునిశోభ, రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు విద్యార్థులే జవాబుదారులు

### తల్లిదండ్రుల ముందే ప్రతిభను చాటిన చిన్నారులు

తిరుపతి విద్య జూలై 3 ప్రభాత వార్త



సాధారణంగా పిల్లల చదువు, ప్రతిభ, పురోగతి గురించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులే వివరిస్తుంటారు. స్థానిక న్యూ ఇందిరానగర్‌లోని నారాయణ ఈఎం హైస్కూల్‌లో మాత్రం ఇందుకు భిన్నమైన దృశ్యం కనిపించింది. తాము ఏం నేర్చుకున్నాం.. ఎంత నేర్చుకున్నాం.. నేర్చుకున్న విషయాలను ఎలా అర్థం చేసుకున్నాం అన్నది విద్యార్థులే తల్లిదండ్రుల ముందు వివరించారు. విద్యార్థుల నేతృత్వంలో నిర్వహించిన ఎస్ఎల్‌సీ (స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్)లో చిన్నారులు తమ అభ్యసన ప్రగతి, ప్రతిభ, సృజనాత్మకతను స్వయంగా ప్రదర్శించారు.తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను ప్రాజెక్టులు, ప్రదర్శనలు, వివరణల రూపంలో తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం డా.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను స్వయంగా తల్లిదండ్రులకు వివరించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం, తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేయడం ద్వారా నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలను చదవడమే కాకుండా, వాటిని అర్థం చేసుకుని ఇతరులకు వివరించే స్థాయికి ఎదగాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన అభ్యసన అలవాట్లను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు.కార్యక్రమానికి పాఠశాల ఆర్ఐ వసంత ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి అభినందించారు. ప్రిన్సిపాల్ హిమజారెడ్డి, ఈకిడ్స్ కోఆర్డినేటర్ వరలక్ష్మి ్మ, వైస్ ప్రిన్సిపాల్ జ్యోత్స్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తమ చదువును తామే వివరించిన విద్యార్థులు

### నారాయణ పాఠశాలలో విద్యార్థి నేతృత్వ సమావేశం

తిరుపతి విద్య జూలై 3 ప్రభాత వార్త



తాము నేర్చుకున్న పాఠాలను విద్యార్థులు స్వయంగా వివరించి, తమలోని విషయ పరిజ్ఞానంతో పాటు ఆత్మ విశ్వాసాన్ని చాటారు. నారాయణ ఈఎం హై స్కూల్ టీపీటీ-ఏబీపీ- ఈఎన్‌సీఎస్ బ్రాంచ్‌లో శనివారం విద్యార్థి నేతృత్వ సమావేశం (ఎస ఎల్‌సీ) నిర్వహించారు. విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో తాము అభ్యసించిన అంశాలు, సాధించిన ప్రగతిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో వివరించారు.తాము చదివిన అంశాలను స్పష్టంగా వివరిస్తూ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, విషయ పరిజ్ఞానాన్ని ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా డీజీఎం కొండలరావు మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను స్వయంగా ఇతరులకు వివరించడం ద్వారా ఆత్మవిశ్వాసంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోగలరన్నారు. చదువును కేవలం పరీక్షల కోసమే కాకుండా, అర్థం చేసుకుని వ్యక్తీకరించే విధంగా అభ్యసించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు.కార్యక్రమానికి ఏజీఎం ఎ. శ్రీనివాసులు, ఆర్ఐ వసంత్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. జోనల్ కోఆర్డినేటర్ గాయత్రి, ప్రిన్సిపాల్ పి. షహీద్ బాషా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల్లో బాధ్యత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు తాము నేర్చుకున్న విషయాలను స్వయంగా వ్యక్తీకరించే సామర్థ్యాన్ని పెంచడంలో ఎస్ఎల్‌సీ దోహదపడిందని వారు పేర్కొన్నారు.

## నేడు డిఎం పురంలో

### సాయిసుధ ఆస్పత్రి ఉచిత వైద్యశిబిరం

తిరుపతిహెల్త్,అక్టోబర్ 3ప్రభాతవార్త:




తిరుపతి రెడ్డిరెడ్డికాలనీలోని సాయి సుధ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కార్వేటి నగరం మండలం డిఎంపురంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి అధినేత డాక్టర్ బి.సు కుమార్ తెలిపారు. ఆ గ్రామంలోని ప్రాధమిక పాఠశాల ఆవరణలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉచిత వైద్యశిబిరం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి అధినేతలు డాక్టర్ బి.సుకుమార్, డాక్టర్ ఆర్.సుధారాణి తెలిపారు. మరిన్ని వివరాలకు 9966435390, 7032711112 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## చదువుతో పాటు నైపుణ్యాలే బలం

### 800 మంది విద్యార్థులకు సాఫ్ట్‌స్కిల్స్ శిక్షణ



తిరుపతి విద్య, జూలై 3 ప్రభాతవార్త

డిగ్రీ పట్టా చేతిలో ఉన్నా.. ఉద్యోగ ఇంటర్వ్యూలో తమ ప్రతిభను వ్యక్తపరచలేకపోతే అవకాశాలు చేజారే పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో విద్యార్థులను ఉద్యోగ ప్రపంచానికి సన్నద్ధం చేసే దిశగా శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాఫ్ట్‌స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణ ముగిసింది. తొమ్మిది బ్యాచ్‌లలో మొత్తం 800 మంది విద్యార్థులు శిక్షణ పొందారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సంభాషణ నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం, ఇతరులతో సమర్థంగా మెలిగే సామర్థ్యాన్ని పెంపొందించేలా శిక్షణ ఇచ్చారు. తరగతి గదిలో పొందిన విద్యను ఉద్యోగ అవకాశాలుగా మలుచుకునేందుకు అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు ముగింపు కార్యక్రమంలో ధ్రువపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.భీమన్న మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు విద్యతో పాటు కమ్యూనికేషన్, వ్యక్తిత్వ నైపుణ్యాలు అవసరమన్నారు. పోటీ ప్రపంచంలో తమ ప్రతిభను స్పష్టంగా వ్యక్తపరచగలిగినప్పుడే అవకాశాలను అందిపుచ్చుకోగలరని తెలిపారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపయోగపడ తాయన్నారు.కార్యక్రమంలో తిరుపతి ప్రాంతీయ విద్యాధికారి శ్రీనివాసులు, డీఎస్‌డీవో లోకనాథం, ఎస్‌పీఓసీ సుహాసిని, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. నాంది ఫౌండేషన్ శిక్షకులు శరత్‌బాబు, హరికుమార్, జయప్రకాశ్, వేణుగోపాల్, సాయి గణేష్, ప్రత్యూష, హిమ, ఆయేషా, జీవన్ శిక్షణ అందించారు.

## సేవా సంకల్పంలో విద్యార్థుల ప్రతిభకు జిల్లా వేదిక

### 150 మంది విద్యార్థుల పోటీలు.. విజేతలకు బహుమతులు

తిరుపతి విద్య, జూలై 3 ప్రభాత వార్త



విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, వక్తృత్వ ప్రతిభను వెలికితీసేలా నిర్వహించిన సేవా సంకల్పం జిల్లా స్థాయి పోటీలు శనివారం తిరుచానూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగాయి. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులతో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ మండలాల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.డ్రాయింగ్, వక్తృత్వం, ప్రసంగ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. డ్రాయింగ్ 10-13 ఏళ్ల విభాగంలో మల్లం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని చారుణ్య ప్రథమ స్థానం సాధించగా, కుప్పంబాదూరు ఎంపీపీఎస్ విద్యార్థిని పి.వేదశ్రీ ద్వితీయ, చిట్వేలు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.జగదీష్ తృతీయ స్థానాల్లో నిలిచారు. 14-18 ఏళ్ల విభాగంలో శ్రీకాళహస్తి ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ విద్యార్థి ఎస్.గౌతమ్ నాయక్ ప్రథమ, కేవీబీపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని సి.తనుశ్రీ ద్వితీయ, తిరుచానూరు పీఎంసీ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.హర్షిత తృతీయ స్థానాలు సాధించారు.వక్తృత్వ పోటీలో చిట్వేలు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.బేబీ హౌసజాన్ ప్రథమ, రేణిగుంట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.హరిణి ద్వితీయ, చంద్రగిరి రాయల్ విక్టరీ స్కూల్ విద్యార్థి ఉజైర్ అహ్మద్ తృతీయ స్థానాల్లో నిలిచారు. 9, 10 తరగతుల ప్రసంగ పోటీలో చంద్రగిరి రాయల్ విక్టరీ స్కూల్ విద్యార్థిని ఎం.పవిత్ర ప్రథమ, పుల్లంపేట కేజీబీవీ విద్యార్థిని రాణి ద్వితీయ, దుర్గసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్.శ్రావణ్‌కుమార్ తృతీయ బహుమతులు అందుకున్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్.కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు సేవా సంకల్పం వంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. జిల్లా స్థాయిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. విజేతలకు అధికారులు సర్టిఫికెట్లు, బహుమతులు అందించి అభినందించారు.కార్యక్రమంలో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం.భరత్‌కుమార్‌రెడ్డి, సెక్టోరల్ అధికారి వి.మనోహర్, డీసీఈబీ సెక్రటరీ వంశీరాజ్, తిరుచానూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళి, మండల విద్యాధికారి బాలాజీ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## భాషా నైపుణ్యంతో అవకాశాల విస్తరణ

### విద్యార్థులకు హిందీతో పాటు ఇతర భాషలపై పట్టు అవసరం



తిరుపతి విద్య జూలై 3 ప్రభాత వార్త

భాషా నైపుణ్యాలను పెంపొందిం చు కోవడం ద్వారా విద్యార్థులకు విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో మరిన్ని అవకాశాలు అందు బాటులోకి వస్తాయని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. భీమన్న అన్నారు. కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ దివస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా. భీమన్న మాట్లాడుతూ మాతృభాషను గౌరవిస్తూనే ఇతర భాషలను నేర్చుకోవడం ద్వారా జాతీయ సమైక్యత మరింత బలపడుతుందన్నారు. భిన్న భాషలు, సంస్కృతులు ఉన్న దేశంలో హిందీ అనుసంధాన భాషగా కీలక పాత్ర పోషిస్తోందన్నారు.ముఖ్య అతిథి డా. ఆర్.బి. వాణిశ్రీ మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య భావవ్యక్తీకరణకు హిందీ ఉపయోగకరమైన మాధ్యమంగా నిలుస్తోందన్నారు. సినిమా, సంగీతం, డిజిటల్ మాధ్యమాల ద్వారా హిందీ మరింత విస్తృతంగా ప్రజలకు చేరువైందని తెలిపారు. విద్యార్థులు బహుభాషా ప్రావీణ్యం పెంచుకుంటే భవిష్యత్ అవకాశాలను విస్తరించుకోవచ్చన్నారు.విశిష్ట అతిథి సి. విజయలక్ష్మి ్మ మాట్లాడుతూ భాషా నైపుణ్యాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంతో పాటు కెరీర్ అభివృద్ధికి కూడా దోహదపడతాయని తెలిపారు. మాతృభాషతో పాటు ప్రాంతీయ, ఇతర భాషల్లో సంభాషణా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అనువాదం, క్రియాత్మక హిందీ ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. హిందీ విభాగాధిపతి పి. వెంకటలక్ష్మి ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రబీలో బెట్టను తట్టుకునే పంటలపై దృష్టి

### రేపు తిరుపతిలో విత్తన దినోత్సవం.. రైతులకు రకాలపై అవగాహన

తిరుపతి విద్య జూలై 3 ప్రభాత వార్త



రబీ సీజన్‌లో బెట్ట పరిస్థితులు, నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపికలో రైతులకు దిశానిర్దేశం చేసేందుకు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వేదిక కానుంది.సోమవారం ఉదయం 10 గంటలకు తిరుపతిలోని పరిశోధన స్థానంలో విత్తన దినోత్సవాన్ని నిర్వహించనున్నారు.ఎల్‌నినో ప్రభావంతో రబీలో తలెత్తే బెట్ట పరిస్థితులను తట్టుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్కువ నీటితో సాగు చేయగల పంటల ప్రణాళిక, అనువైన వంగడాల ఎంపికపై రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించనున్నారు. కొత్త వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, ఆయా రకాల విత్తనాల లభ్యతపై కూడా వివరించనున్నారు.ఈ సందర్భంగా సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ వి.చంద్రిక మాట్లాడుతూ రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని రబీ కాలానికి విత్తన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిశోధన స్థానం నుంచి విడుదలైన అధిక దిగుబడినిచ్చే వేరుశెనగ రకాలతో పాటు నువ్వుల్లో వైఎల్‌ఎం146, వైఎల్‌ఎం66, కందుల్లో టీఆర్‌జీ59, మినుముల్లో టీబీజీ129 రకాల నాణ్యమైన విత్తనాలు రైతులకు విక్రయానికి అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల రైతులు కార్యక్రమానికి హాజరై విత్తనాలు, పంటల ఎంపికపై నిపుణుల సూచనలు పొందాలని కోరారు.

## యస్వీయూలో కొత్త ఎం.టెక్ కోర్సు

### ఐఐటీ హైదరాబాద్ సహకారంతో ప్రవేశాలు

తిరుపతి విద్య జూలై 3 ప్రభాత వార్త




కీలక ఖనిజాలు, అధునాతన పదార్థాల రంగాల్లో పెరుగుతున్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం కొత్త ఎం.టెక్ కోర్సును ప్రారంభిస్తోంది. ఐఐటీ హైదరాబాద్ సహకారంతో యస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా మెటీరియల్స్ అండ్ మినరల్ ప్రాసెసింగ్ కోర్సును అందించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ తరహా ప్రత్యేక కోర్సు తొలిసారిగా అందుబాటులోకి వస్తున్నట్లు వర్సిటీ తెలిపింది.ఖనిజాల లక్షణ నిర్ధారణ, శుద్ధి, వేరుచేయడం, వెలికితీత, విలువ జోడింపు, రీసైక్లింగ్ వంటి అంశాల్లో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించనున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, పునరుత్పాదక ఇంధనం, సెమీకండక్టర్లు, అధునాతన తయారీ రంగాల్లో కీలక ఖనిజాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నిపుణులైన మానవ వనరులను తయారు చేయడమే కోర్సు లక్ష ్యమని వర్సిటీ పేర్కొంది.వీసీ ఆచార్య టాటా నరసింగరావు మాట్లాడుతూ భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐఐటీ హైదరాబాద్ సహకారం కోర్సు విద్యా, పరిశోధనా ప్రమాణాలను బలోపేతం చేస్తుందని తెలిపారు.కోర్సులో 20 సీట్లు ఉండగా, ఫీజు రూ.1,45,170గా నిర్ణయించారు. ఏపీ పీజీఈసెట్-2026 ద్వారా ప్రవేశాలు కల్పించనున్నారు. కౌన్సెలింగ్ వివరాలను క్యాప్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్‌లో పొందవచ్చు. మరిన్ని వివరాలకు డా.బి.శరత్‌బాబు 9849568083ను సంప్రదించవచ్చు.

## బిగ్‌బాస్ తెలుగు హౌస్‌లోకి హైయర్ మళ్లీ

గృహోపకరణాల రంగంలో అంతర్జాతీయ బ్రాండ్‌గా గుర్తింపు పొందిన హైయర్ అప్లయెన్సెస్ ఇండియా బిగ్‌బాస్ తెలుగు 10వ సీజన్‌లో అసోసియేట్ స్పాన్సర్‌గా వరుసగా ఏడో ఏడాది భాగస్వామ్యాన్ని కొనసాగిస్తోంది. జియోస్టార్ ఆధ్వర్యంలో పండుగ సీజన్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ భాగస్వామ్యం కొనసాగనుంది.తెలుగు ప్రేక్షకులతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకునే లక్ష ్యంతో హైయర్ తన గృహోపకరణాలను బిగ్‌బాస్ హౌస్‌లో ప్రదర్శించనుంది. ప్రత్యేకంగా రూపొందించిన లైవ్ వాషింగ్ మెషీన్ టాస్క్ ద్వారా వినియోగదారులకు కొత్త అనుభూతిని అందించనుంది.హైయర్ అప్లయెన్సెస్ ఇండియా సీఈఓ ఎన్.ఎస్. సతీష్ మాట్లాడుతూ తెలుగు ప్రేక్షకులతో అనుబంధాన్ని పెంచుకోవడంలో బిగ్‌బాస్ తెలుగు కీలక వేదికగా నిలుస్తోందన్నారు. 10వ సీజన్‌లోనూ భాగస్వామ్యం కొనసాగించడం తెలుగు మార్కెట్‌కు సంస్థ ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు.

## యువత చేతుల్లోనే డ్రగ్స్ రహిత సమాజం

### త్రిశూల్ అవగాహన కార్యక్రమంలో పిలుపు

తిరుపతి విద్య జూలై 3 ప్రభాత వార్త




యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో పయనించాలని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. భీమన్న సూచించారు. కళాశాలలో త్రిశూల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల్లో మాదకద్రవ్యాల వినియోగం ప్రధానమైనదని, యువత మంచి వైపు ఆకర్షితులు కావాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథి సీఐ నరేష్ మాట్లాడుతూ త్రిశూల్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిరోధం, మహిళల సంరక్షణ, రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సీఐ ప్రైసీ మాట్లాడుతూ విద్యార్థులు తీసుకునే తప్పుడు నిర్ణయాలు భవిష్యత్తులో సమస్యలకు దారితీసే అవకాశం ఉందని, మహిళల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని, మహిళల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ఈగల్ సెల్ అధికారిణి డా. కృష్ణవేణి మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎన్ ఎస్ ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నగేష్ మాట్లాడుతూ దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కల్లూరి చెంగయ్య, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

